# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



### సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన ఈదులపల్లి సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతురాల నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయల ఆర్థిక సహాయ%శీ% అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు

కార్యక్రమంలో, గుద్దటి కిష్టాలు, కొయ్యల పుల్లయ్య, దాసరి మహేష్, చిమ్ముల తిరుపతిరెడ్డి, గంగపు సాయిబాబు, డేవిడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



### బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త జోగు రవికుమార్ వాళ్ళ అమ్మమ్మ ఈదులపల్లి సాయమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెల్దండ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా మధు సుదన్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి కుటుంబానికి అండగా ఉంటామని 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపిటిసి చలిచీమల జ్యోతి, నిరంజన్,మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, జోగయ్య. బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్, నాగయ్య,జంగిలి ప్రసాద్, మంగళగిరి సత్యం, వెంకటయ్య, మల్లేష్,పిల్లి శ్రీను, ఈదులపల్లి జగన్, దండు జగన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థి చదువుకు సహాయం



### ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గం లో నిరుపేదల ఉన్నత చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. తలకొండపల్లి మండలం పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామ విద్యార్థికి మీసాల సందీప్ , బి.యన్.రెడ్డి కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. విద్యార్థి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను ఇటీవల మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు మీసాల మధు ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఉప్పల వెంకటేష్ స్పందించి విద్యార్థికి ఉన్నత చదువుకు ట్రస్ట్ తరఫున రూ.15,000 వేల చెక్కును ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుకు అన్ని విధాలగా సహకరిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలను మరింత విస్తృత పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, మీసాల మధు, చంద్రధన ,గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్, మీసాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ తో బాధ పడుతున్న జనార్ధన్ కి ఆర్థిక సహాయం అందజేత



### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికీ చెందిన పల్లెటీ జనార్ధన్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాద్ లో బసవతారకం హాస్పిటల్ లోచికిత్స పొందుతున్నా వారిని పరమర్శించి జనార్ధన్ భార్య పల్లెటి కవిత కి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సహాయం కింద 10000/- పదివేలు రూపాయల అర్థిక సహాయం చేసిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ు% ఉప్పల చారిటబుల్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ , అనంతరం వారు ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాడ్గుల మండల నాయకులు గౌరవరం విష్ణువర్ధన్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, పల్లెటి పద్మ యాదయ్య, తోట వెంకటయ్య, తెల్గమల్ల వంశీ పాల్గొన్నారు.

# శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి అనుగ్రహంతో సంతోషంగా ఉండాలి

### ఆలయంలో ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఆమనగల్లు పట్టణంలోని స్థానిక కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక అభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్& టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఆంజనేయ స్వామి అనుగ్రహంతో భక్తులు శక్తి,ఆత్మస్థైర్యాన్ని పొందుతారని,ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించడంలో ఎంతో ప్రాముఖ్యమైనవని అన్నారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని అందిస్తానని భక్తులకు భరోసా ఇచ్చారు. అభిషేకం అనంతరం ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేయించడంతో పాటు,భక్తులకు ప్రసాద వితరణ చేశారు,కార్యక్రమంలో గురువులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో,టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు, కంఠ మహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్,జనరల్ సెక్రటరీ గంగ రవీందర్ గౌడ్, ట్రెజరర్ గజ్జె బాలకృష్ణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ దూసకంటి యాదయ్య, చుక్క నిరంజన్, మున్సిపాలిటీ గౌడ సంఘ అధ్యక్షులు గజ్జె వెంకటయ్య, జనరల్ సెక్రటరీ గోద సతీష్ గౌడ్, ట్రెజర్ గజ్జె నరసింహ గౌడ్, గజ్జె కుమార్ గౌడ్, చుక్క వెంకటయ్య గౌడ్, గజ్జె చిన్న బాలకృష్ణ గౌడ్, గజ్జె నిరంజన్ గౌడ్, గజ్జె కుమార్ గౌడ్, చుక్క వెంకటయ్య గౌడ్, గజ్జె నిరంజన్ గౌడ్, అరుకలి నిరంజన్, చెదురుపల్లి సురేష్, గజ్జె నారాయణ గౌడ్,సీనియర్ నాయకులు రచ్చ శ్రీరాములు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాళురామ్ ఆకస్మిక మరణం బాధాకరం

### కాళు రామ్ కుటుంబానికి అండగా ఉంటా

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ &టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం,ఉబ్బలగట్టు తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ నాయక్ సోదరుడు కాళురామ్ ఇటీవల అకస్మాత్తుగా మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మృతుని స్వస్థలం ఉబ్బలగట్టు తండాలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సంతాపాన్నితెలియజేసి ,ఇలాంటి సంఘటనలు దుర దృష్ట కరమని,వారి కుటుంబ సభ్యులు మనో స్థైర్యంతో ఉండాలని,వారికి తాము అండగా ఉంటామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పంతు నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్, లోకా నాయక్, లక్ష్మణ్ నాయక్, తావ్ర్యనాయక్, శ్రీను నాయక్, జైరాం నాయక్, దేవిలాల్, మహీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల నైపుణ్యత వెలుగులోకి

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఆమనగల్ పట్టణంలోని. వివేక విద్యా భారతి హైస్కూల్ లో ఘనంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికిఐక్యత ఫౌండేషన్ చైర్మన్ &టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై. విద్యార్థుల సృజనాత్మకత ప్రయోగాలను ప్రోత్సహిస్తూ,వారి ప్రదర్శనలను పరిశీలిoచి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ తరహా కార్యక్రమాలు పిల్లలలో విజ్ఞానాన్ని పెంపొందించటంతో పాటు,వారి ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్స హిస్తాయి,నేటి శాస్త్ర విజ్ఞానం భవిష్యత్తును తీర్చిదిద్దే హస్తం, విద్యార్థులకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో అవసరం అని అన్నారు..ఈ సైన్స్ ఫెయిర్‌లో వివిధ విభాగాల్లో విద్యార్థులు రోబోటిక్స్, గ్రీన్ ఎనర్జీ, స్పేస్ టెక్నాలజీ, ఆరోగ్య & పర్యావరణ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించిన పాఠశాల యాజ మాన్యానికి,ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలోపాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ తో పాటు డా.పుల్లయ్య, మరియు ట్రస్మా సభ్యులు అల్లాజిగౌడ్,శ్రీరామ్,సుధీర్ రెడ్డి, శివ. లింగం,వెంకటేష్, చంటి, వెంకన్న, సీనియర్ నాయకులు రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదాన్ని రాజకీయం చేయడం ఆపండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** శ్రీశైలంలోని ఎస్ ల్బి సి ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను బయటకు తెచ్చేందుకు 11 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ ను అనుక్షణం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు,అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ సమీక్షిస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో బాధ్యతగా పనులు నిర్వహిస్తూంటే, ప్రతిపక్షాలు ప్రభుత్వం పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు, దేశంలో ఎక్కడ సంఘటనలు జరిగిన ఇంత బాధ్యతతో ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు, ఇలా నిజాయతీగా, బాధ్యతగా పట్టించుకున్నది ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయాలు చేయడం సరికాదు,బాధిత కుటుంబాలను అండగా నిలవాల్సిన సమయం అని పార్టీ నీ విమర్శించడం మను కోవాలి అని మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# శ్రీను కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం



### ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల మండలం కర్కల్ పహాడ్ గ్రామానికీ చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం అకస్మాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మృతుని నివాసానికి చేరుకొని ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారుల చదువులకు తోడ్పాటునందిస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అందరికీ పెన్షన్లు రివైజ్ చేయాలి



**అగ్నిధారన్యూస్(రామగుండం) :** సింగరేణి, శ్రీరాంపూర్ ఏరియాలో సమాచార హక్కు చట్టం 2005 కింద సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 11వ వేతన ఒప్పందం ప్రకారము రివైజ్డ్ పెన్షన్ క్లైముల వివరాలను అడగడం జరిగిందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా సమాచార హక్కు చట్టం కింద వేణుమాధవ్ కు సంబంధిత సింగరేణి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అండ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఐ ఈ డి ) అధికారి సమాధానం పంపించారని ఆయన తెలిపారు. ఆర్టీఐ కింద శ్రీరాంపూర్ ఏరియా అధికారుల ఇచ్చిన వివరాల ప్రకారం శ్రీ రాంపూర్ ఏరియాలో మొత్తం 2106 మంది కార్మికులు పదవి విరమణ చేయగా, అందులో 1138 రిటైర్డ్ కార్మికుల రివైజ్డ్ పెన్షన్ క్లెయిమ్స్ వివరాలను గోదావరిఖనిలోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయ రీజినల్ కమిషనర్ కు పంపించడం జరిగిందని, అందులో 83 మందికి రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు కాపీలు గోదావరిఖని సీఎం పిఎఫ్ ఆఫీసు నుంచి పంపించారని సమాచారం ఇచ్చినట్లు ఏ వేణుమాధవ్ తెలిపారు. 19, ఫిబ్రవరి,2025 వరకు సింగరేణి వద్ద ఉన్న సమాచారం ప్రకారం శ్రీరాంపూర్ ఏరియాలో మొత్తం 11 వ వేజ్ బోర్డు కింద 2106 టైర్డ్ కార్మికులకు గాను 1238 రిటైర్డ్ కార్మికుల పెరిగిన వేతనాల ప్రకారం పెరిగిన పెన్షన్ క్లెయిమ్స్ లను గోదావరిఖని సీఎం పిఎఫ్ కార్యాలయానికి ఫార్వర్డ్ చేయడం జరిగిందని ఇంకా 968 రిటైర్డ్ కార్మికుల వివరాలను సీఎం పిఎఫ్ కార్యాలయానికి పంపించవలసి ఉన్నదని ఆయన అన్నారు. రిటైర్డ్ కార్మికులు వారు పనిచేసిన గని లేదా డిపార్ట్మెంట్ వద్దకు వెళ్ళి వారి వివరాలు అందించాల్సి ఉండగా ఇవ్వడం లేదని సమాచార హక్కు చట్టం కింద తనకు సమాధానం ఇచ్చినట్లు వేణుమాధవ్ తెలిపారు. సింగరేణి యాజమాన్యం తరఫున 1138 క్లెయిమ్ లను సెటిల్మెంట్ కోసం పంపిస్తే కేవలం 83 మాత్రమే సెటిల్ కావడం వెనక కారణాలు ఏమిటన్న విషయాలు సింగరేణి యాజమాన్యం బాధ్యత కాదా అని ఆయన ప్రశ్నించారు. అలాగే 968 మంది రిటైర్మెంట్ కార్మికులు రావడం లేదని అధికారులు చెబుతున్నారని ఇది సరైన సమాధానం కాదని ఆయన అధికారుల పై మండి పడ్డారు, వారికి సింగరేణి యాజమాన్యం తరపున రివైజ్డ్ పెన్షన్ సెటిల్మెంట్ కోసం సంబంధిత కాగితాలు అందించాలని గనులు లేదా డిపార్ట్మెంట్ల వద్ద ఆ మాజీ కార్మికుల వివరాలను నోటీసు బోర్డుల వద్ద అంటించడమే కాకుండా, వారి మొబైల్ లకు సమాచారం ఇచ్చారా అనే విషయాలు సంబంధిత అధికారులు తెలియపరచి ఉండాల్సిందని ఆయన అన్నారు. కేవలం రిటైర్మెంట్ కార్మికుల లిస్టు వారి దగ్గర పెట్టుకొని వారికి సమాచారం ఇవ్వకుండా పెండింగ్ స్టేటస్ చూపెడితే ఫలితం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాను దరఖాస్తు చేసిన సమాచార హక్కు చట్టంకు సమాధానం పంపించినందుకు శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని , ఇప్పటికైనా సిఎంపిఎఫ్ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న క్లెయిమ్ లను త్వరగా సెటిల్మెంట్ అయ్యే విధంగా సిఎంపిఎఫ్ అధికారుల తో చర్చలు జరపాలని, అదేవిధంగా మిగిలిన 968 మంది కి క్లెయిమ్ లను పెట్టుకోవడానికి సమాచారం అందించాలని త్వరగా ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో ఒక్క శ్రీరాంపూర్ ఏరియా విషయం లో ఇలా ఉంటే మిగతా ఏరియాలో కూడా 11వ వేజ్ బోర్డులో పదవి విరమణ పొందిన మాజీ కార్మికుల పరిస్థితి ఏమిటో తేట తెల్లమవుతున్నదని ఆ యన ప్రశ్నించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ము ఖ్యంగా గౌరవనీయులు సింగరేణి సిఎండి బలరాం గారు ఈ విషయాలను యుద్ధ ప్రాతిపదికగా పరిశీలించి మాజీ కార్మి కులకు రావాల్సిన రివైజ్డ్ పెన్షన్, వాటి బకాయిలను త్వరగా ఇప్పించాలని, ఆర్థిక బాధల నుంచి వారిని కాపాడాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# పద్మశాలి సభను విజయవంతం చేయండి..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్, :** పద్మ శాలి సభను విజయవంతం చేయాలని పద్మశాలి పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య పేర్కొన్నారు. మంగళవారం కమాన్పూర్ లో పద్మశాలి కుల బాంధవులతో కలిసి 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభలను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ నెల 9న నిర్వహించే పోస్టులను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలిల సమస్యల పరిష్కారంతోపాటు ఆర్థికంగా రాజకీయంగా సామాజిక ప్రతినిధులతో ముఖాముఖి చర్చ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం పై భవిష్యత్తు లో తీసుకునే వివిధ అంశాలను చర్చించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల నుండి మొదలుకొని చట్టసభల్లో పద్మశాలీలు ఉండేలా ఐక్యంగా ఉండి పోరాడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలిల కు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి, బుర్ర లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు కుందారపు బాపు, తాటికొండ శంకర్, ఆడెపు రమేష్, బత్తుల సమ్మయ్య, చిటికెన రవి, బండి



లక్ష్మణ్, కొండి రామ్మూర్తి, కొలిపాక వెంకన్న, ఆడెపు సంపత్, గడ్డం శ్రీను, వాడేటి వెంకటేష్, పొట్ల నరేష్, బిల్లా మల్లయ్య, కుందారపు చంద్రయ్య, కుందారపు పోచారం, ఆడెపు శేఖర్, తవటం సాయికుమార్, గడ్డం రవి తో పాటు పెద్ద సంఖ్యలో కుల బంధువులు పాల్గొన్నారు.

